స్థాపితము 1926 అక్షర్ వెం. ఎ- 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 • సంచిక 75 | హైద్రాబాద్ | 20-3-63 | బుధవారం | 4 పేజీలు 7 నయాపైసలు

టి. టి. కృష్ణమాచారి నాయకత్వంలో బ్రిటన్ కమెరికాలకు ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, మార్చి 19. అర్థిక రక్షణ వ్యవహారాల మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నాయకత్వాన యునైటెడ్ స్టేట్సు బ్రిటన్‌లకు ఒక ప్రతినిధివర్గం పంపబడగలదని విదేశ వ్యవహారాల ఉప మంత్రి దినేశ్ సింగ్ నేడు రాజ్యసభలో తెలిపారు.

రక్షణ సామాగ్రి సేకరణ విషయమై ఈ ప్రతినిధివర్గం పై దేశాల ప్రభుత్వాలతోను సంప్రదిస్తుంది. ఈ దేశాలనుండి భారత ప్రభుత్వ రక్షణ సామాగ్రి అవసరాల పరిశీలన కోర్కెదటూకో కొన్ని ప్రతినిధివర్గాలు వచ్చిన విషయం పత్రికా ప్రతినిధులు ఎరిగినదే.

కార్పొరేటర్ల కన్వేయన్స్ అలవెన్సు

హైద్రాబాదు, మార్చి 19: నగర మున్సిపల్ కార్పొరేషన్ సభ్యుల రాకపోకల అలవెన్సు నెలకు రు 50 చొప్పున ఉండాలని కమిషనర్ చేసిన సిఫారసు స్థానే ఒక్కొక్కరికి రు. 150 ఇవ్వవలెనని ప్రభుత్వం నెల జరిగ జరుగబోవున్న మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశంలో తీర్మానించగలదు.

ఈ మధ్య మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక కమిటీల సమావేశాలను తక్కువగా జరిపించాలని ఇన్‌స్పెక్షన్‌లకై మున్సిపల్ మోటార్ వ్యాన్‌ల వాడకాదని ప్రభుత్వం సలహాయిచ్చింది. మున్సిపల్ కార్పొరేషన్‌లోని 94 గుర్తుపత్రాలపై నెలకు రు.14100 రాగపోకల అలవెన్సు క్రింద అర్పవుతున్నది.

మన వైదేశిక విధానమే శ్రేష్ఠమైంది

ఏదైనా ఒక కూటమి దరిచేరడం విజ్ఞత అనిపించుకోదు

ప్రభుత్వ నిస్తేజం వల్లనే పరిస్థితి ఇలా ఉంది

పరిశమలశాఖ పద్దులపై చర్చ సందర్భంగా శ్రీ తెన్నేటి విశ్వనాథం నిశిత విమర్శ

హైద్రాబాద్, మార్చి 19

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి అనువైన వాతావరణం ఏర్పాటు కాకపోవడానికి రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత అని నేడు పరిశమల శాఖ పద్దులపై చర్చ సందర్భంగా ప్రజా పార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్నారు. అసలు పరిశ్రమల మంత్రికి, పరిశమల శాఖకు మధ్య పరస్పర సామర్థ్య లేదని పరిశమల మంత్రి పెట్టుబడిదారుల్ని ఆహ్వానించి పరిశ్రమలు స్థాపించండని కోరితే పరిశ్రమల శాఖ అధికారులు నిధులు లేవనీ నిబంధనలనీ పేరుచెప్పి వీలుకున్న ప్రతి అడంకాలు సృష్టించి వదులుకున్నారని శ్రీ తెన్నేటి విశ్వనాథం విమర్శించారు. పరిశమలశాఖ అధికారి సోకరి నెవరినైనా కలవాలంటే పారిశ్రామిక వేత్తలు గంటలతరబడి వేచి ఉండాల్సివస్తున్నదనీ పైగా అధికారులు లేమి సాయపడే ధోరణిలో ఉండరనీ చిన్నతరహా పారిశ్రామిక వేత్తలకైతే మరిన్ని ఇబ్బందులనీ శ్రీ తెన్నేటి వివరించారు.

రాష్ట్రంలో పరిశమలకు దెబ్బగా ఉన్న మరో అంశం విద్యుచ్ఛక్తి రేట్ల అధిక్యం అనికూడా ఆయన పేర్కొన్నారు. వాళ్లు అత్య శక్తిగల ఇండస్ట్రీ స్థాపించాలంటే మునుపు రు. 130 అ ఖర్చయ్యేది యిప్పుడది రు. 800 అకు పెంచబడిందని శ్రీ తెన్నేటి ఉదాహరించారు.

పరిశమలవిషయములో రాష్ట్రాల మధ్య వ్యత్యాసస్థాయిని పేర్కొని శ్రీ విశ్వనాథం రాష్ట్ర ప్రభుత్వము నిస్తేజంగా ఉండడంవల్లనే యీపరిస్థితి యేర్పడిందన్నారు. అంతరపరిస్థితి ప్రకటించిన తర్వాత అన్ని రాష్ట్రాల వారూ మహారాష్ట్రంలో యీరకమైన రక్షణ పరిశ్రమలు పెట్టవద్దునని కేంద్రానికి సూచనలు ప్రకటనలనీ మన రాష్ట్రం ఏమి సూచనలు పంపిందనీ శ్రీ విశ్వనాథం ప్రశ్నించారు. రక్షణ పరిశ్రమలుస్థాపించాలంటే దేశమధ్యంలో ఉన్న హైద్రాబాద్ నిజంగా అనువైనస్థలమన్నారు. ప్రభుత్వం యేర్పాటుచేసే కార్పొరేషన్‌లు లోద్దులకు సరైనవారిని అధ్యక్షులుగా నియమించకపోతే ప్రజాజీవిత సాయి దిగవాళ్లి పోగలదని కూడా శ్రీ తెన్నేటి విశ్వనాథము హెచ్చరించారు. ప్రాగా టూల్స్ కార్పొరేషన్‌లో శాశ్వతోద్యోగుల సంఖ్య పెంచి మెంటును ఆయన ప్రస్తావించారు.

కేంద్రం మంజూరీ సరిగా లభించనందున రెండో పంచవర్ష ప్రణాళికా కాలంలో రాష్ట్రమందు ప్రయివేటు పబ్లిక్ రంగాల్లోని పరిశమలు వందకు పైగా విరమింపబడవలసివచ్చినట్లు శ్రీ కాట్టం శ్రీరామ్మూర్తి (కాం) అన్నారు. ఆంధ్రప్రదేశ్ పట్ల ఈధోరణియే కేంద్రము అనుసరిస్తుంటే పారిశ్రామికంగా రాష్ట్రాలమధ్య వ్యత్యాసం మరింత పెరుగుతుందన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో మిగ్ విమానాల కర్మాగారాన్ని స్థాపించాలని కేంద్రాన్ని రాష్ట్రము కోరాలని శ్రీ కె. వి. నారాయణరెడ్డి (యు. డి. ఎస్.) సూచించారు. ఇండియన్ ఏర్ లైన్స్ కార్పొరేషన్ వారు తమ వర్క్‌షాపును హైద్రాబాదు నుండి తరలిస్తారా లనుకుంటున్నారనీ దీనివల్ల 700 కుటుంబాలకు దెబ్బతగులుతుందనీ కూడా ఆయన ప్రస్తావించారు. శ్రీశైలంవద్ద అణువిద్యుచ్ఛక్తిరంగం, విశాఖపట్నంలో హెచ్.ఎ.ఎల్ ఫ్యాక్టరీ స్థాపనలకు కేంద్రము నుండి మరింతగా సాధించాలని ఎం. ఇస్మాయిల్ (కాం) కోరారు.

మార్కాపూర్, గిద్దలూరు, విమలాండలోని పరకలపరిశ్రమకుప్రోత్సాహము ఇవ్వాలనీ ప్రపంచ యుద్ధానికి ముందు అక్కడ తయారయ్యేవలకలు సింహళం, ఇండోనీషియాలకు యెగుమతి అయ్యేవనీ, యిప్పుడు మళ్ళీ ఆ ఎగుమతి స్థాయివందుకొనివిధిగా ప్రభుత్వం అర్థించేందుకూ పరిశ్రమను ప్రోత్సహించాలనీ శ్రీ పి.సుబ్బయ్య (కమ్యూ) అన్నారు.

శ్రీ వి. రామారావు (కాం) రాష్ట్రములో చర్మకార పరిశ్రమను అభివృద్ధి పరచాలనీ ఇలా జరుగనందున రాష్ట్రములో ముడిచర్మ సంపత్తి వృథాఅయిపోతున్నదనీ అన్నారు.

నగరములో ఏర్పాటుపుతున్న భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ, సింధ్రీ ఫర్టిలైజర్ కర్మాగారాలలో పనిచేసే కూలీలు మన నగర ప్రాంతం నుండి లేదా రాష్ట్రమునుండి లభించేందుకు వీలుగా ఆ పనులలో శిక్షణ ఇప్పించడానికి ప్రభుత్వం పూనుకోవాలని సలాఉద్దీన్ ఒవైసీ (ఇత్తెహాదుల్) సూచించారు.

పి. అండ్ టి శాఖలో ద్రవ్యాపహరణ కేసులు

1961-62లో రు.1 .11 లక్షలు

న్యూఢిల్లీ, మార్చి 19

1961-62 లో పోస్టు అండ్ టెలిగ్రాఫ్స్ శాఖలో ద్రవ్యాపహరణ కేసులక్షల్లో రు. 12.11 లక్షలు నష్టంవచ్చిందని ఆడిట్ రిపోర్టువల్ల విదితమవుతున్నది. ఈ రిపోర్టు నేడు లోకసభకు సమర్పింపబడినది. ఈ కేసులో దాదాపు 55 శాతం ఈ శాఖల ఉద్యోగులు బాధ్యులని ఆడిట్ రిపోర్టులో పేర్కొనబడినది.

కోరంలేక శాసనసభ సమావేశం వాయిదా

హైద్రాబాదు, మార్చి 19

కోరం లేకపోవడంవల్ల నేడు రాష్ట్రశాసనసభ సమావేశం ఒకగంట ముందుగానే వాయిదా పడవలసి వచ్చింది.

సభలో కోరం లేకపోవడం నేడు రెండవసారి. తొలుత కోరం బెల్ మోగినగా కొందరుసభ్యులు రావడం వల్ల సభాకార్యక్రమం కొనసాగింపబడింది. కాని రెండవ తడవగూడా సభలో కోరంలేకపోవడంవల్ల స్పీకర్ ఇది గమనించి సమావేశాన్ని వాయిదా వేశారు.

లోకసభలో తమ శాఖ పద్దులపై చర్చకు సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 19

భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానం సరైనదని, అగ్రరాజ్యాలలోని ఏదైనా ఒక గూపుతో చేరిపోవడం అనేది ఆత్మ గౌరవంగల, పరిణతిచెందిన జాతి చేయదగినది కాదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో తెలిపారు.

విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బడ్జెట్ పద్దులపై రెండురోజులుగా జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ తటస్థ విధానాన్ని గూర్చి కొందరు సభ్యులేసే విమర్శల ప్రస్తావించారు. మనం మన శాక్తులపై ప్రశక్తిపై నిలబడాలనే అదులు కొందరు మనం ఎదుర్కొనే సమస్యలు ఇబ్బందుల పరిష్కారానికి ఏదైనా ఒక కూటమి అండదేంపోతే సరిపోతుందని భావించేవాళ్లున్నారని కాని ఇది సరైన అభిప్రాయం కాదని చెప్పారు. ప్రపంచంలోని కొందరు తమ పార్టీ అనుసరించే విధానాన్ని బట్టి సోవియట్ యూనియన్‌తోనో లేక యునైటెడ్ స్టేట్సుతోనో చేరాలంటారు కాని ఇది విజ్ఞతతో కూడుకున్న పనికాదు అని నెహ్రూ వివరించారు.

ఒక పరిణతి చెందిన ఆత్మ గౌరవంగల జాతి దేశరక్షణ విషయంలోగాని లేక ఏదైనా సమస్యను పరిష్కరించడానికిగాని ఇట్టి ఆలోచన చేయరాదన్నారు. ప్రధాని ఇరాన ఇలా తెలిపారు:-

ఇతర దేశాల అవసరాలు పని కాదాన్యతలతోపోల్చిచూస్తేమనవి చాలా స్వల్పమైనవి. మన దేశాన్ని ఒక కూటమిలో సన్నిపాతం చేయజాలనట్టి పరిణామాలు మనం అనుసరించే ప్రాథమిక విధానాలలో మార్పును తేజాలవు. ప్రపంచ పరిస్థితులు మారుతున్నాయి. రష్యా అమెరికాలు రెండూ విరుద్ధ విధానాల అనుసరించే దేశాలయినా ఇవి సన్నిపాతంకాక తప్పడం లేదు. ఆఫ్రికాలోను ముఖ్యంగా అరబ్ ప్రపంచంలోను పరిణామాలు వస్తున్నాయి. పూర్వంకన్నా ఇప్పుడు అరబ్ రాజ్యాలలో విశ్వాక కనిపిస్తున్నది. విదేశ వ్యవహారాల మంత్రాంగంలో వివిధ పొదుపు చర్యలవల్ల రు. 150 లక్షల మేరకు ఖర్చు తగ్గించడానికి ప్రయత్నం జరుగుతున్నది. కొంతమంది పొదుపు అవసరమంటూనే విదేశాలలో మన దౌత్య ప్రతినిధులు లేరని మన ప్రలాపం అర్థరహితమేనని అనేశారున్నారు. మనం విదేశాలలో ప్రవర్తనానికై చాలా తక్కువధనాన్నే వ్యయపరుస్తున్నాం.

నాగార్జున సాగర్‌నుండి కృష్ణాబరాజ్‌కు నీరు

హైద్రాబాద్, మార్చి 19

రెండవ పంటకొరకు నాగార్జున సాగర్ నాలెట్టునుంచి జరాజ్‌కు కేవల క్యూసెక్కులనీరు 1962-63లో వదలబడు తున్నదని, నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో నీటి వనరులశాఖమంత్రి బదులు వ్యవసాయ మంత్రి శ్రీ బలరామరెడ్డి తెలియచేశారు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు అడిగిన ప్రశ్నకుజవాబుగా జవాబు రెబుతూ దక్షిణ ప్రాంతంలోని మహబూబ్‌నగర్ జిల్లాతో ఆంధ్రప్రదేశ్, మైసూర్, మద్రాసు కేరళ రాష్ట్రాలలోని పవర్ స్కీం తన (విద్యుత్ వధ కాలకు) కలపాలన్న ప్రతిపాదన దృష్టిలో వున్నదన్నారు. రాష్ట్ర మంత్రి శ్రీ ఎ. జగన్నాథరెడ్డి శోలాపూర్ గ్రిడ్‌లో సభ్యత్వం కల్గిన ప్రాంతీయ రాష్ట్రాలు విద్యుత్ నిల్వ ద్వారా తమ విద్యుత్తు అవసరాలను తీర్చుకొనుటకై యీ పథకాలు చేయబడినదని దానివివరాలను తెలిపారు. ఈ సందర్భంలో ఇక్కడ సాంకేతిక నిపుణుల పరిశీలన పూర్తిచేయబడినదన్నారు. మూడవప్రణాళికకాలంలో కడప-సింగరాయపేట మధ్య 220కిలో వాట్ల లైను వేయాలన్న ప్రతిపాదన ఒకటిఉన్నదనియు తేచానిని అమలుకు తీసుకోలేదని చెప్పారాయన.

రోషన్ ఖానమ్ అపహరణ కేసు

ఏడవ నగర మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ ప్రారంభం

హైద్రాబాద్, మార్చి 19

నల్గురు కలసి రోషన్ ఖానమ్ అను వివాహిత స్త్రీని లేవనెత్తుకొని వెళ్ళిన కేసు నేడు ఏడవ నగర మేజిస్ట్రేటు కోర్టులో ప్రాథమిక విచారణకు వచ్చినది.

ఈ మెను అపహరించుకొని వెళ్ళిందితులుగా మహిలీ అహ్మద్ ఖాన్, మొయినొద్దీన్, సర్వర్ హుసేన్, రామ్‌చందర్ సింగ్ అనుమానింపబడుతున్నారు. వీరి పజాన రేపు జరూనన్ దరఖాస్తులు పెట్టబడుతున్నవి.

పింటల్ క్రైమ్‌స్టేషన్ ఈ కేసు వ్యాప్తి చేస్తున్నది.

న్యూజీలాండ్ హైకమిషనర్ చే అధికార పత్రాల సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 19

ఇండియాలో న్యూజీలాండ్ హైకమిషనర్‌గా నియమితులైన శ్రీ ఫెడరిక్ హెన్రీ థాంప్సన్ డి మల్జాన్స్కి నిన్న రాష్ట్రపతిభవనంలో అధ్యక్షుడు డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్‌కు అధికార పత్రాలను సమర్పించారు.

నిజామాబాద్‌లో అగ్ని ప్రమాదం

పంద గుడిసెలు దగ్ధం, దాదాపు లక్షన్నర ఆస్తి నష్టం

హైద్రాబాదు, మార్చి 19

నిజామాబాద్‌లోని ముత్యిడ్‌పూరాలో నిన్న ఉదయం 11 గంటలకు అగ్ని ప్రమాదం జరిగి దాదాపు పంద గుడిసెలు పరశురామ ప్రతి అయినవి. నిజామాబాదులోఇంత పెద్ద అగ్ని ప్రమాదము ఇంతవరకు ఎప్పుడూ జరుగలేదు. జిల్లా కలక్టర్ పటరాజన్ పోలీసు సూపరింటెండెంట్ రామచంద్రారెడ్డి అగ్ని ప్రమాదము జరిగిన స్థలాన్ని పరిశీలించి బాధితులకుటుంబాలకి రు.50 చొప్పున ప్రభుత్వం నుండి ఇప్పించడానికి వాగ్దానము చేశారు. ఈ గుడిసెలలో 8 పందల కుటుంబాలు నివసిస్తుండేవి. దాదాపు ఒకలక్ష 50 వేల ఆస్తినష్టము జరిగినటుల అంచనావేయబడింది. ఈఅగ్ని ప్రమాదంలో రు. 88వేలకరెన్సీనోట్లు దగ్ధమైనవట. తహసిల్ ఆఫీసు వారు పంచనామా జరిపినారు. మున్సిపల్ మాజీ చైర్ మెన్ కిషన్‌దాస్ గంజ్‌లో 80 ఇస్తాల బియ్యాన్ని సమాలుచేసి అగ్ని బాధితులకు అన్నదానము జరిపించారు. ఒక ముసలమ్మ వంటచేస్తుండగా నిప్పురగుల్కొని ఈ ప్రమాదం జరిగినదని దీనిలో వాల్గుమేకలు కొన్ని కోళ్ళు కాలిపోయాయనితెలుస్తున్నది. నేడుగూడా నిజామాబాదులో తారాసాబ్ కాజాపాషాపద్ద ఒక గుడిసె కాలిపోయింది. దీనిలో రు. 500 నష్టము కల్గింది.

అగ్ని ప్రమాదంలో 5 గురు శిశువుల మృతి

హైద్రాబాదు, మార్చి 19

విశాఖపట్టణంజిల్లా అప్పన్నపట్నం గ్రామంలో అగ్ని ప్రమాదము జరిగి ఎనిమిది గుడిసెలు కాలిపోయినవి. ఐదుగురు పిల్లలు సజీవదహనమయ్యారు. బాగా బొబ్బలు వచ్చిన ఒక ముదుసలి స్త్రీ తర్వాతఅస్వస్థతలో చనిపోయింది. పోలీసులు ఈ ప్రమాద కారణాన్ని గూర్చి దర్యాప్తు చేస్తున్నారు.

అగ్ని ప్రమాదంలో 10 లక్షల ఆస్తి నష్టం

నెల్లూరు, మార్చి 19

నెల్లూరు పట్టణములో మధుబంధు ప్రాంతంలో గతరాత్రిఅగ్ని ప్రమాదం సంభవించి దాదాపు 10 లక్షల విలువగల ఆస్తి బూడిదమై పోయింది.

నగరంలోని చాలారెడ్డిపాలెంలో ఈ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ వరకుదాకు వీలిలో 10 అంతస్తుల భవనములోని ఫర్నీచర్, ఇతర అస్తులన్నిటితో బూడిదయి పోయింది. అగ్ని ప్రమాద కారణాం తెలియరాలేదు.

జపాన్ చూడ వెళ్ళిన తండ్రి మార్వల్ పావలి మరియు అతని సరిహద్దారానికి ఈనెల 19 వ తేదీన రాష్ట్ర మంత్రులు శ్రీ పి. వి. జి. రాజు, ఎం. ఆర్. అప్పారావు నగర మేయర్ శ్రీమతి కుముదినిదేవి బేగంపేటవిమానాశ్రయం వద్ద స్వాగత మిచ్చినప్పటి దృశ్యము.

మహారాష్ట్ర పశ్చిమ బెంగాలుల మధ్య భిక్షుకులపరటాయింపు

బొంబాయి, మార్చి 19

భిక్షుకుల పరస్పరం పరటాయించుకోవడానికి పశ్చిమ బెంగాల్ మహారాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించాయి.

బొంబాయి నగరంలో మొత్తము 15 వేల భిక్షుకులున్నారు. వీరిలో చాలామందిని మహారాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేసింది. అరెస్టు చేయబడిన వారిలో 88 శాతం ఇతర రాష్ట్రాల వారున్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వం భిక్షుకులను వారివారి రాష్ట్రాలకు పంపించివేయుటకై ఆయా రాష్ట్రాలను కోరగా భిక్షుకుల స్వీకరించడానికి ఒక్కపశ్చిమ బెంగాల్ రాష్ట్రమే అంగీకరించింది.

ఈ సమాధానాన్ని మహారాష్ట్ర శాసనసభలో సాంఘిక సంక్షేమ ఉపమంత్రి కల్యాణరావు పాటిల్ తెలిపారు.

కేంద్ర ఆర్థిక మంత్రితో పారిశ్రామిక వేత్తల భేటి

న్యూఢిల్లీ, మార్చి 19

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయిని పారిశ్రామికవేత్తల ప్రతినిధివర్గం కలసి కేంద్ర బడ్జెట్‌లోని పన్నుల ప్రతిపాదనలు ముఖ్యంగా సూపర్ ప్రాఫిట్ టాక్స్‌ను గూర్చి తమ అభిప్రాయాల నివేదించారు.

దేశాయినికలసిన పారిశ్రామిక వేత్తల ప్రతినిధి వర్గంలో టి.ఆర్.డి. తాతా, అరవింద్ ముఫత్‌లాల్, కస్తూర్‌భాయ్ లాల్ భాయ్, టి. డి. సోక్సీ, ధరమ్‌సేథుటాక్, ఎం.మురుగప్ప చెట్టియార్ కలరు.

ఎగువ సభకు శ్రీ తోట రామస్వామి ఎన్నిక

హైద్రాబాద్, మార్చి 19

తూర్పు గోదావరి జిల్లా పరిషత్ చైర్‌మెన్ తోట రామస్వామిశాసనమండలి నియోజక వర్గం నుండి నిన్న రాష్ట్ర శాసన మండలికి ఎన్నికయినటుల ప్రకటింపబడినారు.

శాసనకర్మన్న మృతివల్ల ఏర్పడిన ఈ ఖాళీకి మార్చి 12న నామినేషన్‌ను దాఖలు చేసినది వీరొక్కరే.

ఫిజోను కలుపడానికి ప్రధాని సన్నద్ధత

న్యూఢిల్లీ, మార్చి 19

లండన్‌లోని భారత హైకమీషనర్ ద్వారా తగు చర్యలు చేపట్టి ఫిజోను కలపడానికి గాను సిద్ధమేనని ఇతే జాగ్రత్తమిలో తీసుకోవాలని లోకసభలో ప్రధాని నెహ్రూ నేడు తెలిపారు.

తమశాఖ పద్దులపై జరిగిన చర్చలో హేంబారువా లేవనెత్తిన ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని ఈ విషయాన్ని వెల్లడించారు.

దిల్ తేరా దీవానా చిత్రం సెన్సార్ చేసిన వారెవరు?

రాజ్యసభలో పేర్లు బైటపెట్టాల్సిందిగా కొందరు సభ్యుల డిమాండు

న్యూఢిల్లీ, మార్చి 19

"దిల్ తేరా దీవానా" చిత్రం చాలా చవుకబారుగానూ నీచంగానూ ఉన్నట్లు నేడు రాజ్యసభలో కొందరు సభ్యులు అభిప్రాయాలు ప్రకటించి అసలు యీ చిత్రాన్ని ప్రదర్శనకు యోగ్యంగాచేస్తూ సర్టిఫికెట్ ఇచ్చిన వారెవరో తెల్పాల్సిందిగా కేంద్ర సమాచార మంత్రి జాన్ బి. గోపాలరెడ్డిని ప్రశ్నించారు.

సెన్సార్ సర్టిఫికెట్ ఇచ్చినవారు అనధికార సభ్యులనీ వారిని నివాదాలలోకి దించడం ప్రభుత్వానిమతం కాదనీ కాగా వారి పేర్లు తెలుపడం ప్రజాశ్రేయస్సు దృష్ట్యా సుంచికాదనీ జాన్ గోపాలరెడ్డి చెప్పారు.

అయినా శ్రీ ఎ. బి. కాజపేయీ (జనసంఘ్), శ్రీ అర్జున్ అరోరా (కాం), శ్రీ భూపేష్ గుప్త (కమ్యూ)లు పేర్లు బైటపెట్టాల్సిందిగా కోరారు.

దానికై చైర్మన్ డా॥ జాకీర్ హుసేన్ మంత్రి చెప్పినదాన్ని సమర్థిస్తూ పేర్లు బైటపెట్టాలని మంత్రిని బలవంతపెట్టబోవన్నారు.

ఇండో-పాక్ సంప్రదింపులు

కొనసాగింపబడాలనే కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం ఆభిప్రాయం

న్యూఢిల్లీ, మార్చి 19

ఇండియా-పాకిస్తాన్ మధ్య గల విభేదాలు స్వల్పమైనవి కాకపోయినా వీనిని పరిష్కరించుకోవడానికి కృషి జరుగాలని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం అభిప్రాయపడుతున్నది.

వ్యయంగా పరిష్కరించుకోవడానికి ఉభయదేశాల మధ్య ప్రస్తుత సంప్రదింపుల కొనసాగించాలన్న విధానాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం ధృవీకరించింది.

రెండు కొత్తరకాల వరిధాన్యం

సర్వీపరిశోధనా కేంద్రంలో కనుగొనబడ్డ విశేషాలు

వెంగుళూరు, మార్చి 19

ఉత్తర కెనరా జిల్లాలోని సర్వీలో ఉన్న ఒక పరిశోధనా కేంద్రంలో నిరంతరపరిశోధనల ఫలితముగా రెండుకొత్తరకాల వరిధాన్యం కనుగొనబడింది.

ఆ కొత్తధాన్యంరకాలకు టి-141, ఎం.టి.-1 అని పేర్లుంచారు.

ఈకొత్తధాన్యముతో సేద్యక్షేత్రాలలో అనిపిన ప్రయోగాలు విజయవంతమై అవి అభివృద్ధికర సమూహాలని ప్రోత్సాహకరముగా ఉన్నాయనీ తెలిపినట్లు ఒక పత్రికా ప్రకటనలో తెలుపబడింది.

టి-141 సమూహా ధాన్యం భారీఫ్ పంటకు సరిపడేదట. ఈధాన్యం 155 రోజుల 130 దినాల్లో కోతకు వస్తుంది. అంతేకాక ఎకరాకు 2352పౌన్లు దాకా అది ఉండగలదనికూడా తెలుస్తున్నది. మామూలు వరిధాన్యం కన్నా యీ సమూహాలలో 15 శాతము దాకా అధికంగా ఉంది.

ఎం.టి.-1 సమూహా ధాన్యము అంతర్థిలో లభించే ధాన్యము వంటిదట. ఆ ధాన్యాలు కూడా భారీఫ్ పంటకు సరిపడే సమూహాలే. ఎకరాకు 2884 పౌన్లు దాకా అది ఉంటుంది.

నేతాజీ జయంతికి ప్రత్యేక తపాలా బిళ్ల

న్యూఢిల్లీ, మార్చి 19

ప్రభుత్వం 1964 జనవరి 28 నాటికి కేంద్రప్రభుత్వం నేతాజీ స్మారక నిమిత్తంగా ఒక తపాలాబిళ్ళ విడుదల చేయబడుతున్నట్లు రక్షణశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ భగవతి నేడు లోకసభలో తెలిపారు.

1964 జనవరి 28వతేదీ నేతాజీ జయంతి.

నిజాంను ప్రాంతిడెంటుభందు చంపాలు చెల్లించే ప్రభుత్వోద్యోగులు తాము రిటైరైన తేదీనుంచి ప్రస్తుతంవరకు మూడేళ్లవరకూగాక యిరుముందు ఏళ్ళవరకూ ప్రభుత్వంవద్ద నిలవ ఉంచడానికి అనుమతించబడినదని కేంద్ర ఆర్థిక సంబంధిత్వశాఖ జారీచేసిన ఉత్తర్వు వ్యవహారాలశాఖ పేర్కొన్నదని పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

ఆ ప్రకటనలో యింకా యిలావుంది. ఆ విధంగా నిల్వవుంచుకోడానికి అంతర నిబంధనలన్నీ మామూలే అయితే ఒక సంవత్సరంలో వున్న మొత్తంలో మూడింట ఒక వంతు బదులు బదింట ఒక వంతు తీసుకోవచ్చు. రిటైరైన తర్వాత మూడేళ్ళవరకూ అనుమతించబడినవారికి కోరే పక్షంలో మరో రెండేళ్ళవరకూ అనుమతి యివ్వబడుతుంది. ప్రభుత్వ ఉత్తరువులు జారీచేసిన తేదీనుంచి అరు నెలలులోగా వారు ఏది కోరుకొనేదీ తెలియజేయాలి.

ప్రభుత్వోద్యోగుల ప్రావిడెంటు నిధి

రిటైరైన తర్వాత ఏ ఏళ్ళవరకూ వుంచుకోడానికి అనుమతి

న్యూఢిల్లీ, మార్చి 19

అదా మొత్తాలను పెంపొందించడా

మిర్చి, ఉల్లి, పసుపు ఎగుమతి కోటాలు

నేరుగా రైతులకే యివ్వాలని ప్రభుత్వాలోచన

హైద్రాబాద్, మార్చి 19

మిరపకాయలు, ఉల్లిపాయలు, పసుపు ఎగుమతి కోటాలు వ్యాపారస్తులకు, మధ్యవర్తులకు కాకుండా నేరుగా రైతులకు లేదా వారి సహకార సంస్థలకు యిచ్చే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రాష్ట్రప్రభుత్వవ్యవసాయమంత్రి శ్రీ ఎ జలరామిరెడ్డి నేడుశాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెల్లడించారు.

ఉత్పత్తి కేంద్రాల్లో పసుపు ధర హండ్రెడ్ వెయిట్‌కు రు 71నుండి రు 76 వరకూ ఉంటే లండన్ మార్కెటులో రు 108లకు అమ్మబడుతున్నట్లుగాయిన పేర్కొన్నారు.....

రాష్ట్రకాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం

హైద్రాబాదు మార్చి 19

రాష్ట్రకాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం యీ నెల 28న జరుగుతుంది. సమావేశంలో పార్టీ నూతన కార్యవర్గానికి దొన్నికలు జరుగుతాయి.

అగ్ని ప్రమాదంలో 10 లక్షల ఆస్తి నష్టం

నెల్లూరు, మార్చి 19

నెల్లూరు పట్టణములో మధుబంధు ప్రాంతంలో గతరాత్రిఅగ్ని ప్రమాదం సంభవించి దాదాపు 10 లక్షల విలువగల ఆస్తి బూడిదమై పోయింది.

నగరంలోని చాలారెడ్డిపాలెంలో ఈ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ వరకుదాకు వీలిలో 10 అంతస్తుల భవనములోని ఫర్నీచర్, ఇతర అస్తులన్నిటితో బూడిదయి పోయింది. అగ్ని ప్రమాద కారణాం తెలియరాలేదు.

ఇండో-పాక్ సంప్రదింపులు

కొనసాగింపబడాలనే కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం అభిప్రాయం

న్యూఢిల్లీ, మార్చి 19

ఇండియా-పాకిస్తాన్ మధ్య గల విభేదాలు స్వల్పమైనవి కాకపోయినా వీనిని పరిష్కరించుకోవడానికి కృషి జరుగాలని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం అభిప్రాయపడుతున్నది.

చేనేత బోర్డు పునర్నిర్మాణానికి అభ్యర్థన

నూలు పరఫరా విషయంలో లోటుపాట్లు సవరించాలని కూడా విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 19

హైదరాబాదు ప్రాంతీయ చేనేత కార్మికుల కార్యవర్గ సమావేశం 18వ తేదీన హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘ కార్యాలయములో శ్రీ పి. శంకరయ్య అధ్యక్షతలో జరిగింది.

కొలి రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ మరణమునట్లు తీవ్రసంతాపము తెల్పుచు సానుభూతి తీర్మానము ఆమోదించబడింది.

చేనేత పరిశ్రమకు కాడు కొనే నూలుపై ఇటీవల ప్రభుత్వమువారు నిర్ణయించిన సీలింగు రేట్లు వాస్తవముగా దూదిధరను బట్టి పెంచదగిన ధరలకంటే చాలా అధికముగా పెంచబడినవి-ఈసీలింగు రేటు నిర్ణయములో కేవలం మిల్లుయజమానుల క్షేమమునే దృష్టిలో పెట్టుకొనడము తప్పనే అభిప్రాయం చేనేత పారిశ్రామికుల క్షేమమును యేమాత్రము గమనించకపోవడము జరుగలేదు- చేనేత పరిశ్రమకు తగిన నూలుసరఫరా ధరలకు దొరకనందువలన ప్రభుత్వమువారు చేయుచున్న సహాయము, చూపుచున్న సానుభూతి వృథాయే కాగలదు- ఈవిధానమువల్ల అతిశయించిన చేనేత పారిశ్రామికులు అనేకబాధలకు గురికాకతప్పదు- కాన ప్రభుత్వము వారు పునరాలోచనచేసి పూర్వము ధరలమేరకు నూలుసీలింగు రేటు తగ్గింపుచేయవలెనని యీ సమావేశంలో తీర్మానంచేయబడింది-

ప్రస్తుతం సీలింగు రేటులో చేనేత సహకారసంఘాలకు పరిఫరాయగుచున్న నూలును కేవలము సంఘాలు వెయించుచున్నగుడ్డఉత్పత్తిమాత్రమే వినియోగించవలెనని పున్నందున తెలంగాణాలోని చేనేత సహకార సంఘాలలోగల సభ్యులందరికి సీలింగు రేటుకు నూలు సరఫరా కావడము లేదు-కాన ప్రతిసభ్యునికి నూలు అందించే అవకాశమును తప్పక కలిగించవలెనని ప్రభుత్వాన్ని యీసమావేశం వారు అర్థించారు-

ఇటీవల ఆంధ్రప్రదేశ్ చేనేత బోర్డును ప్రభుత్వం ఏర్పాటుచేసింది- ఇందు ఆంధ్రప్రాంతమునకు మాత్రం చేనేతరంగంలో ముఖ్యులయినవారికి స్థానంకల్పించి రాయలసీమ, తెలంగాణా వివరములో తెలంగాణాలో చేనేతరంగంలో ముఖ్యులయినవారిని కాదాపు అందరికి సరియైన ప్రాతినిధ్యం ఇవ్వలేదని వదలి వేశారని కేంద్ర చేనేత సహకార సంఘమువంటి సంస్థలవలనహైదరాబాదు లేదని నేత కోఆపరేటివ్ మిల్లుల్ని పారిశ్రామిక సహకారసంఘాలనుగూడా గమనించ లేదని తగవిధంగా చేనేతబోర్డును సవరించి ముఖ్యులయినవారికి స్థానము కలిగించవలెనని తెలంగాణా ప్రాంత సభ్యులందరు చేనేతబోర్డు సభ్యత్వము నకు రాజీనామా ఇవ్వవలసనని ఈ సమావేశములో కోరబడింది-

పవర్‌లూం ఎంక్వయిరీ కమిటి వారికి మెమోరాండము సమర్పించుటకుగాను ఒక ఉపకమిటిని ఏర్పరచారు-

చేనేత పరిశ్రమకు మూడవ పంచవర్ష ప్రణాళికలో ఒకకోటయాభై అధికముగా అవకాశం పెట్టినప్పటికీ ప్రైటుప్రభుత్వము అట్టి టార్గెట్టును తీసివేసినదాకా తగ్గించినట్లు తెలియుచున్నది- దేశంలోని పరిస్థితులలో కూడా చేనేతపరిశ్రమకున్న అవకాశాలు తగ్గించబడనప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో చేనేత పరిశ్రమకున్న కేటాయింపుల తగ్గించుట విచారకరమని దినపత్రిక చేనేత పరిశ్రమకు అవసరమున్న సహాయము లభించక ఎన్నో చిక్కుపరిస్థితులు ఏర్పడుటకు అవకాశము కలదు- కావున ప్రభుత్వము ఈ విషయంలో పునర్విచారణచేసి చేనేత పరిశ్రమకు 8వ ప్రణాళికలోయించిన టార్గెట్లనే యథావిధిగా వుంచుటకు ప్రభుత్వమునుగట్టిగా కోరుచూకూడా తీర్మానించబడింది.

బొంబేమార్బుల్ & టైల్స్ మార్ట్

వ్యాపారస్తులు, కంట్రాక్టర్లు ఈ క్రింది వాటిలో స్టాకిస్టులుగూడా

- మార్బుల్ (తెలుపు అండ్ రంగులవి)
- షాబాద్ రాళ్లు (కలుకైనవి మరియు మనుపైనవి)
- మొజైక్ అండ్ గ్లేజ్డ్ టైల్, రంగుల ఛస్మములు

5-2-997 నిజాంషాహిరోడ్, హైదరాబాద్.

Ka.Ka.

శుభకృత్ సం॥ ఫాల్గుణ బ॥ నవమి ఉ 6-28 దశమి తె 6-18 పూ పా 12-48 రా వ 8-45 మొ॥ 10-31 వరకు (శాలివాహన శకము: 29-12-1884) 20-3-1988 బుధవారము

"ఐనవరయసిధారాప్రత మనఁ దగియెడు ధారణా నియతి పనుపడు నెవ్వనిచిత్తంబున నాయోగ నిరూఢున కరిది యైనకార్యముఁ గలదే."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

20 మార్చి 1988

బుధ వారము

వ్యాపారములో నీతి నియమాలు

—(o)—

ఇటీవల కొత్తఢిల్లీ నగరములో భారత వాణిజ్య, పరిశ్రమల మండలి 38వ వార్షిక సమావేశాన్ని ప్రారంభించుచు ప్రధానమంత్రి శ్రీ జవహర్లాల్ తమ సుదీర్ఘ ఉపన్యాసములో చెప్పినమాటలు చాల జాగ్రత్తగా గమనించవలసినవి. ప్రత్యేకించి, వ్యాపార వాణిజ్యాలలో నీతి నియమాలు అవసరమని భారతప్రధాని చేసిన ఉద్బోధ వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలలోనివారికి అడుగడుగున అనుసరణీయ మైనట్టిది. కొద్దిరోజుల క్రిందట ప్రకటించబడిన వివియన్‌బోస్ కమిషన్ నివేదికను శ్రీ జవహర్లాల్ వాణిజ్య, వ్యాపార మండలియందు యిచ్చిన ఉపన్యాసములో ప్రస్తావించారు. దాల్మియా, జైన్ వర్గానికి చెందిన పారిశ్రామిక, వాణిజ్య సంస్థలలో యెంతగందరగోళము జరుగుచున్నదో, ధనార్జనకొరకు యీ దాల్మియా, జైన్ సంస్థల వారు నీతి నియమాలను వదలిపెట్టి ప్రభుత్వ చట్టాలకు వ్యతిరేకంగా వక్రమార్గాలద్వారా యెన్ని అన్యాయాలు జరుపుచున్నారో వివియన్‌బోస్ కమిషను నివేదిక బట్టబయలు చేసినది.

వివియన్‌బోస్ కమిషన్ నివేదిక దేశానికి విడుగుపాటు వంటిదని ప్రధాని వ్యాఖ్యానించినారు. ప్రధాని శ్రీ జవహర్లాల్ వ్యాఖ్యానము నూటికి నూరుపాళ్ళు సత్యము. కోటీశ్వరులు, పెట్టుబడిదారులు వాణిజ్య వ్యాపార రంగాలలో 'రాజుల' వలె చలామణి అగుచున్నవారు ప్రజలను దోచుకొని దేశము మూలుగులను పీల్చివేయడానికి ప్రయత్నించుచున్నారుగాని దేశము బాగోగులు యీపెట్టుబడిదారులకు పట్టిలేవని ప్రజలలో గాఢమైన అభిప్రాయాలు కలుగడానికి వివియన్‌బోస్ కమిషన్ నివేదికవలన బయలుపడిన వివరాలు దోహదము చేయగలవు. అయితే శ్రీ నెహ్రూ వాణిజ్య మండలి ఉపన్యాసములో చెప్పినట్లు వివియన్‌బోస్ కమిషన్ నివేదికలోని విషయాలు మన దేశములోని అన్ని వాణిజ్య, పారిశ్రామిక సంస్థలకు వర్తించగలవని అనలేము; కొందరు నీతి నియమాలతో వ్యాపారవాణిజ్యాలను సడుపుతుండవచ్చును. కాని మొత్తము మీద మనపరిశ్రమాధిపతులు, వాణిజ్య వ్యాపారాలవారు కేవలము ధనార్జన ఉద్దేశాన్ని కలిగియున్నారని చెప్పవచ్చును. ఈ విషయాలను గమనించినప్పుడు పరిశ్రమలు, వాణిజ్యము తదితర రంగాలయందు ప్రభుత్వరంగము మరింత విస్తృతము కావడము అత్యంత ఆవశ్యకమనిపించుచున్నది.

జైన్, దాల్మియా వర్గము సంస్థల సంఘటనలు ప్రజలలో వివిధరకాల అభిప్రాయాలను కలిగించగలవు; ప్రయివేటు రంగము నైతిక ప్రమాణాలను పాటించడము లేదను అభిప్రాయము కలుగక తప్పదు. ఇటువంటి అభిప్రాయాలవలన ప్రజల దృష్టిలో ప్రయివేటు రంగము విలువ పతనము కాగలదని శ్రీ నెహ్రూ హెచ్చరించినారు. ప్రజల జీవనస్థాయిని బాగుపరచడానికి, సామ్యవాద సమాజ స్థాపనకు ప్రభుత్వము అమలు జరుపుచున్న ఆర్థిక విధానాలకు అనుగుణముగా దేశము బాగుకొరకు ప్రయివేటురంగము తన నడవడికను సరిదిద్దుకొనవలసియుండును. ప్రపంచములోని వివిధ ప్రాంతాలయందు తలయెత్తుచున్న రకరకాల సంఘటనలను పరిశీలించినప్పుడు ప్రజల ఆగ్రహ ఆవేశాలు అవధులు దాటెడి పరిస్థితులను కల్పించుట జేసుము కాదను సంగతి స్పష్టము కాగలదు.

—

పారిశ్రామిక వ్యవసాయ పరపతి సంఘాల ప్రగతి

న్యూఢిల్లీ, మార్చి 19

పారిశ్రామిక వ్యవసాయ పరపతి సంఘాలు అభివృద్ధి, సంఖ్య, సభ్యత్వాల పెరుగుదల, వాటా మూలధనం, డిపాజిట్లు పెంపుదలనుబట్టి ఆ సంఘాలు సాధించిన అభ్యుదయము ప్రశంసనీయముగా వున్నదని చెప్పవచ్చును.

ఆసంఘాల సంఖ్య 1960-61 లో 2,12,014 కాగా 1981-82 లో 2,15,866 కు పెరిగాయి. సభ్యుల సంఖ్య 17082 లక్షల నుంచి 19966 లక్షలకు పెరిగింది. వాటా మూలధనము మొత్తం రు. 57.72 కోట్ల నుంచి రు. 67.64 కోట్లకు పెరిగింది. డిపాజిట్ల మొత్తం సమీక్షా సంవత్సరములో 2 కోట్లు పెరిగింది. నిర్వహణ పెట్టుబడి రు. 2730.87 కోట్ల నుంచి రు. 828.27 కోట్లకు పెరిగింది. ఈ సంఘాలు యిచ్చిన ఋణాల మొత్తం రు. 200.74 కోట్ల నుంచి రు. 225.20 కోట్లకు పెరిగింది.

ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, మైసూరు, పంజాబు, రాజస్థాన్‌లలో మరికొన్ని సంఘాలు వెలకొల్పడమువల్ల ఎక్కువ మంది రైతులకు ప్రయోజనాలు కలిగాయి. పారిశ్రామిక పరపతి సంఘాల సంఖ్య పెరుగుదల రాష్ట్రాలవారీగా యీవిధముగావున్నది. ఆంధ్రప్రదేశ్: 13,104 నుంచి 16.0.0 కు పైగా పెరిగాయి. గుజరాత్‌లో 6,309 నుంచి 7,7288, మహారాష్ట్రలో 17,786 నుంచి 19,474కూ, మైసూరులో 8,801 నుంచి 98918. పంజాబులో 16 895 నుంచి 19,949 కూ, రాజస్థాన్‌లో 10,886నుంచి 11 586కూ పెరిగాయి.

.....

అనధికార మరకదుళ్ళ తొలగింపు చర్యలు

కేంద్ర ప్రభుత్వానికి శ్రీ విఠల్ రావు పవార్ విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 19

హైదరాబాదు చేనేత కార్మిక కేంద్ర సహకార సంఘ అధ్యక్షులు శ్రీ విఠల్ రావుపవార్, మరకదుళ్ళ విచారణ సంఘ అధ్యక్షులు శ్రీఅశోక మెహతాకు నిన్న ఒక మెమొరాండాన్ని అందజేశారు. దానిలో అనధికారమరకదుళ్ళను తొలగించుటకై అవసరమైన చర్యలు తీసుకోవలసిందని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయబడినది. కదుళ్ళస్థానే మరకదుళ్ళను యేర్పాటు చేయుటవల్ల యెదురవుతున్న సమస్యలు దానిలో వివరించబడినవి.

ఇండియాకై యుద్ధ నౌకల నిర్మాణం

స్వీడిష్ నిపుణులతో త్వరలో భారతబృందం చర్చలు

గోథెన్‌బర్గు, మార్చి 19

భారతదేశానికి యుద్ధనౌకలనిర్మాణాన్ని గురించిన సాంకేతిక సహకార వ్యవహారాల విషయమై బహుకాలముగా ఒకస్వీడిష్ పారిశ్రామికమండలి మరతవాలు సాగిస్తున్నట్లు స్వీడిష్ నౌకానిర్మాణ కేంద్రంపై రెక్టరు అండర్స్ లిండెన్ నిన్న అన్నారు.

స్వీడిష్ నిపుణులతో చర్చల నిమిత్తము భారతనిపుణులు బ్రిటన్, స్వీడనులకు వర్యటనకు వచ్చినప్పుడు ఈ విషయమై ఒక నిర్ణయం తీసుకోబడుతుందని కూడా అండర్స్ లిండెన్ తెలిపారు.

....—

వేసంగిలో కామన్వెల్తు వాణిజ్య మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 19

ఈ వేసంగిలో కామన్వెల్తు వ్యాపార వాణిజ్య వ్యవహారాలశాఖల మంత్రుల సమావేశము జరగనున్న సూచనను భారత ప్రభుత్వము ఆమోదించినట్లు నిన్న రాజ్యసభలో కేంద్ర మంత్రి శ్రీ మహాశాయి పా తెలిపారు.

జెనీవాలో మేనెలలో జరుగనున్న "గాట్" దేశాల మంత్రుల సమావేశానికి ముందు ప్రయత్నముగా యీ కామన్వెల్తు వాణిజ్య మంత్రుల సమావేశము జరుగగలదు.

—

ఆడినోవర్ ప్రభుత్వంపై అభిశంసన తీర్మానం ఓటమి

బాన్, మార్చి 19

ఉక్కు పైపులను రష్యాకు అమ్మే వ్యవహారముపై విచారణ ఉంచాలన్న ప్రతిపాదనపై ఓటింగ్‌ను కాయితాటు చేయడం ద్వారా ప్రభుత్వాన్ని పడగొట్టాలని చేసిన ప్రతిపక్షం ప్రయత్నాన్ని గతశాసన సభ్యులు అడినోవర్‌కు చెందిన క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీ ధ్వంసపరిచింది.

ప్రభుత్వము యీనిషేధాన్ని రద్దుపరచాలంటూ వచ్చిన అర్జీని బుండెస్టాగ్ (పార్లమెంటును) కోరుతూ తేబడిన తీర్మానానికి వ్యతిరేకంగా ఒక్క ఓటు, అనుకూలముగా 244 ఓట్లు వచ్చాయి.

అయితే స్పీకర్ మాతము ప్రతి విధులు 5 గురు తక్కువగా ఓటు చేశారని కారణ కోరము కాలేదని చెప్పి సమావేశాన్ని ముగించారు.

.....

నాంపల్లి చౌరస్తాలో హత్యాప్రయత్నం

అనుమానితుని అరెస్టు

హైదరాబాదు, మార్చి 19

ఈనెల 18వతేదీ రాత్రి హాంపల్లి చౌరస్తాలో పాషా మొయిన్ అనే వానిని కత్తితో పొడిచి హత్యచేయ ప్రయత్నించాడన్న ఆరోపణపై పోలీసు అధికారులు నిన్న అరెస్టు చేశారు. హత్యాప్రయత్నం జరిగిన వాటినుంచి అనుమానితుడు పరారులో వున్నాడు. వానికొరకు పోలీసులుగాలిస్తున్నారు. కత్తి గాయాలకు గురుయిన పాషా మొయిన్‌ను చికిత్సకయి ఉస్మానియా ఆస్పత్రిలోచేర్చి పోలీసు యీ సంఘటననుగురించి దర్యాప్తుచేయ ప్రారంభించారు.

—

జాతీయ క్రమశిక్షణ పథకం

మార్చి 26 న దినోత్సవాలు

న్యూఢిల్లీ, మార్చి 19

ఈనెల 26 వ తేదీ మంగళవారం సాయంకాలము 5.30గంటలకు న్యూఢిల్లీలోని నేషనల్ స్టేడియంలో జరిగే జాతీయ క్రమశిక్షణ పథక దినోత్సవాలు కేంద్రఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయి అధ్యక్షతక్రిందజరుగుతాయి. పరిస్కా(అల్వార్) లోని కేంద్రశిక్షణ సంస్థకుచెందిన 680 మంది బోధక శిక్షణార్థులు జాతీయ క్రమశిక్షణ పథక కార్యక్రమాలను గూర్చి ఈసందర్భములో ఒకప్రదర్శనఇస్తారు. మొత్తం 3 గంటల కార్యక్రమమిది. కవాతు, శరీర వ్యాయామం, యువకులలో దేశభక్తి, ఐక్యతాభావాన్ని పెంపొందించడానికి ఉద్దేశించబడిన దేశభక్తి పూరితమయిన పాటలు, భారతదేశపు సాంస్కృతిక సంప్రదాయాల్ని వివరించే తోలుబొమ్మాట ప్రదర్శనం మొదలయినవి ఈకార్యక్రమంలో ఉంటాయి

ఫ్రెంచి అణ్వస్త్ర ప్రయోగం

మొరాకో ఆక్షేపణ

రాబాత్ (మొరాకో), మార్చి 19

నిన్న అల్జీరియా పాంతములోని హోగర్ కొండల ప్రదేశంలో ఫ్రాన్స్ ఒక అణ్వస్త్రము ప్రయోగించినందుకు మొరాకో ఆక్షేపణ తెలిపింది.

అల్జీరియాలోని పశ్చిమఅరబ్ లోనూ అణ్వస్త్ర ప్రయోగాలకు మొరాకో తీవ్ర ఆక్షేపణను రెండవ హసన్ రాజు తమ రాయబారిద్వారా తెలియజేశారు. అసలు అణ్వస్త్ర ప్రయోగాలే మొరాకో తన ప్రాతికూల్యాన్ని వెల్లడించింది కూడా.

....—

కాంగ్రెసులో బోగస్ సభ్యత్వం

విచారణకు ఉపసంఘ నియామకం

న్యూఢిల్లీ, మార్చి 19

కాంగ్రెసులో బోగస్ సభ్యత్వానికి సంబంధించిన వ్యవహారాల విచారణకు ఆలిండియా కాంగ్రెసు కమిటీచే ముగ్గురు సభ్యులుగల కమిటి ఏర్పాటు చేయబడింది. అందులో శ్రీయుతులు యు.ఎన్-ఢేబర్, పాదిఖలీ, సి-సుబ్రహ్మణ్యం సభ్యులు.

ఈ కమిటి వ్యక్తిగతమైన వ్యవహారాలుకాక మొత్తముమీద సమస్యను పరిశీలిస్తుందట.

....—

ఆరు నెలల్లో 186 యుద్ధవిరమణ రేఖ ఉల్లంఘనలు

న్యూఢిల్లీ, మార్చి 19

ఈ యేడాది ఫిబ్రవరితో అంతమయ్యే ఆరునెలలలోనూ జమ్మూ-కాశ్మీర్‌లో పాకిస్థాన్ దళాలు 188 సార్లు యుద్ధవిరమణరేఖను ఉల్లంఘించాయని లోకసభలో నిన్న ఒక ప్రశ్నకు జవాబిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ తెలిపారు.

....—

"మూకీ పురస్కార్" పెవిలియన్ మూసివేత

లక్నో, మార్చి 19

స్థానిక అమీనుద్దౌలా పార్కులో నిర్వహించ బడుతున్న పారిశ్రామిక ప్రదర్శనంలో యిటీవల పలువిమర్శలకు స్థానమయిన "మూకీ పురస్కార్" పెవిలియన్ భారత రక్షణనిబంధనల క్రింద జారీఅయిన ఉత్తర్వులనుబట్టి మూసివేయబడింది.

మరమగ్గాల వలన చేనేత పరిశ్రమకు ఎదురయ్యే సమస్యలు

వివరిస్తూ శ్రీ అక్కలకోటయ్య, శ్రీ జి. మల్లయ్య ప్రభృతులచే మెమొరాండం సమర్పణ

హైదరాబాద్, మార్చి 19

నిన్న సాయంత్రము గుంటూరు జిల్లా చేనేత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అక్కలకోటయ్య అధ్యక్షులు, ఉపాధ్యక్షులు శ్రీ జి. మల్లయ్య పవరు మగ్గాల విచారణ కమిటీని కలుసుకొని ఒక విజ్ఞప్తిని సమర్పించారు. పవరు మగ్గాలస్థాపన వలన యిప్పటికే పూర్తి ఉద్యోగములేక బాధపడుచున్న లక్షాది చేనేతపారిశ్రామికులు పూర్తిగా నిరుద్యోగులయి తినతిండిలేక అలమటించవలసిన పరిస్థితులనుదృష్టనుగమనక పవరుమగ్గాలను యేవిధంగాను అభివృద్ధిచేయరాదని కమిటీవారికి చెప్పారు.

దేశములో అనుమతిలేకుండా వెలకొల్పబడిన్న 70 వేల పవరు మగ్గాల వలన ఉత్పత్తి కాబడుతున్న 100 కోట్ల గజాల వస్త్రములు ప్రభుత్వ అంచనాలో చేరకుండా మార్కెట్‌లో ప్రవేశించి చేనేత వస్త్రములకు విపరీతమైన పోటీని తెచ్చిపెట్టుచున్నవి. అంతేగాక ఒక్కొక్క పవరు మగ్గము వలన 10 చేతిమగ్గాలు పనిపోయి వాని పైఆధార పడిన 60 మంది చేనేతకారికి జీవనం పోతున్నది. నిరుద్యోగులగువారికి ఉపాధి మార్గముగానైనా ప్రత్యామ్నాయ వృత్తిపథకమును చూపించాలని పరిస్థితులలో తమ బ్రతుకు కాముగాప్రతుకుతున్న కోట్లాదిప్రజల వృత్తిని బాధనరచేయడం దేశానికే అనర్థమని చేనేత ప్రతినిధులు చెప్పారు

పొరుగు రాష్ట్రాలలో ఉన్న పవరు మగ్గాల బట్ట ఈరాష్ట్రములోనికి వస్తున్నది- గనుక యిక్కడగూడా పవరు మగ్గాలు పెట్టడానికి మీరెందుకంగీకరించరని ప్రశ్నించగా, ఉన్న ప్రమాదాన్ని ఎదుర్కొడానికిబదులు ఎక్కువ కేమలోడానికి చేనేతవారంగీకరించరని చెప్పారు. కమిటీవారువేసిన వివిధ ప్రశ్నలకు చేనేత ప్రతినిధులు సాకల్యముగా జవాబుచెప్పారు.

—

భారత దేశానికి రష్యా సహాయం

ప్రకటించడానికి రక్షణ ఉపమంత్రి నిరాకరణ

న్యూఢిల్లీ, మార్చి 19

భారతరక్షణఉత్పత్తి అభివృద్ధికృషికి రష్యా సహాయము ఎంతవరకూ ఉన్నదని నేడు రాజ్యసభలో వేసిన ఒక ప్రశ్నకు రక్షణ ఉపమంత్రి శ్రీ రఘురామయ్య ప్రజాభద్రత దృష్ట్యా జవాబిచ్చే వీలులేదని జవాబు ఇచ్చారు.

కొత్తగా రక్షణశాఖకర్మాగారాల్ని కేంద్ర ప్రభుత్వము కొన్ని రాష్ట్రాల్లో ఏర్పాటు చేయనున్నదనీ ఆంధ్రదేశాల్ని కూడ ఇవ్వదలచి వెళ్లడించ జాలనని ఆయన ప్రస్తావించారు.

260 లక్షల అదనపు ఆదాయానికి డా॥ లోకనాథన్ సూచనలు

అమ్మకంపన్ను వ్యవహారాల పరిశీలన నివేదిక అంశాలు

హైదరాబాద్, మార్చి 19

ఏటా రెండు లక్షలకుపైబడి వ్యాపారముచేసే వ్యాపారస్తుల వ్యాపార ధనం మీద 0.25 శాతం అదనపు పన్ను విధించాలనీ, మొదటి కొనుగోలు స్థాయిలో చెరకుపై 8 శాతం ఏకముఖ పన్ను విధించాలనీ, డీసెల్ ఆయిల్ అమ్మకము పన్ను లీటరుకు 5 న.పైసల నుండి 7 న.పైసలకు పెంచాలనీ డా॥ పి.ఎస్- లోకనాథన్ తన నివేదికలో సిఫార్సు చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో అమ్మకం పన్ను వ్యవహారాల పరిశీలనకు సలహాలకై రాష్ట్ర ప్రభుత్వము గత జూన్ మాసములో ఆడిట్ అండ్ ఎకనమిక్ రిసెర్చ్ వ్యవహారాల జాతీయ మండలి డైరెక్టర్ డా॥ పి ఎస్- లోకనాథనను కాలించింది. నేడు రాష్ట్ర శాసనసభలో డా॥ లోకనాథన్ నివేదిక ప్రవేశపెట్టబడింది.

తన సిఫార్సులను ఆమోదించి అమలులోకి తెస్తే ఆంధ్రప్రదేశ్‌కు అదనముగా 260 లక్షలు రాగలవని డా॥ లోకనాథన్ తెలిపారు- 1982.83లో అమ్మకము పన్ను ఆదాయం రాష్ట్రానికి 15న్నర కోట్లుఉంది.

తృతీయ ప్రణాళిక అభివృద్ధి పథకాలకు ధనావశ్యకత, జాతీయ పరిస్థితులవల్ల కేంద్ర సహాయం పరిమితం కాగల పరిస్థితుల దృష్ట్యా డా॥ లోకనాథన్ తననివేదికాంశాలను రూపొందించారు.

చిన్నతరహా పరిశ్రమలు, కుటీర పరిశ్రమల ఉత్పత్తుల అమ్మకముపై పన్నుమినహాయింపు విధానానికి డా॥ లోకనాథన్ ప్రాతిపదికత్వము చెల్లించారు. కొన్ని సాంఘికార్థిక లక్ష్యాల దృష్ట్యా అమ్మకము పన్నును పాటికి మినహాయించినందువల్ల ఉత్పత్తి వ్యవహారాల్లోపొదుపరితనంగా నిఆర్థికరూపమైన శ్రద్ధగాని లోపించే ప్రమాదముంది కాబట్టి యీ మినహాయింపు పద్ధతికన్న రిబేటు పద్ధతి మంచిదని డా॥ లోకనాథన్ మాచించారు.

మున్ముందు పన్నుమినహాయింపుమంజూరీ చేయడములో కొన్నిసిద్ధాంతాలను డా॥ లోకనాథన్ ప్రతిపాదించారు. అఖిలభారత ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డుద్వారా లేదా రాష్ట్ర స్థాయిలోవ్యవస్థీకరింపబడినసంస్థ ద్వారా పరిశ్రమైనకుటీరపరిశ్రమలఉత్పత్తులకైతే అమ్మకం పన్ను మినహాయించవచ్చు. ఒకటి రెండు మానెగానుగలు ఉన్నవారిని, దేశవాళీ మానెగానుగలయజమానులతో ఏర్పాటైన ఉత్పత్తిదారుల సహకార సంఘాలను, సహకార అగ్గిపెట్టెల కర్మాగారాలను, దంపుడు బియ్యము సహకార సంఘాలను, దంపుడు బియ్యము కొనుగోలు సంస్థలను, చేనేత దోమతెరల అమ్మకము సంఘాలను యీ అమ్మకము పన్నునుండి మినహాయించ రాదని కూడా డా॥ లోకనాథన్ ప్రతిపాదించారు.

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టదగిన పారిశ్రామిక యూనిట్లు స్థాపించే వారికి బదిళ్ళపాటు తాముకొనే ముడిపదార్థాలపైన అమ్మకంపన్ను రిబేటు వర్తింపచేయడం మంచిదని కూడా ఈ నివేదికలో మాచించబడింది.

అమ్మకంపన్ను వర్తించకుండా చూసుకోవడం, అమ్మకంపన్ను ఎగవేతను నిరోధించడానికి కూడా డా॥ లోకనాథన్ తన నివేదికలో కొన్ని సూచనలు చేశారు. అమ్మకంపన్నుపడకుండా దూరుకొనేగొంగని వ్యాయరిత్యా పన్నును గురిచేయడానికి అమ్మకముపన్ను శాఖవారు జాగ్రత్తగా వ్యాపారస్థాపనాలు వ్యాపార విశేషాలు సంపాదించి పన్నువిధింపుఅంశాల పట్ల స్పష్టమయిన పరిజ్ఞానాన్ని పొంది ఉండాలన్నారు. అమ్మకంపన్ను ఎగవేతను నిరోధించడానికి రాష్ట్రంలోకి ప్రవేశ నిష్క్రమణాల కూడలులన్నిటికి చెక్‌పోస్టులను విస్తరింపజేయాలన్నారు, మెరవు తనఖాలు చేయడానికి కొన్ని సంచారయూనిట్లు ఉండాలని అన్నారు రైల్వేస్టేషన్‌ల నుండి కన్సయిన్మెంట్ల వివరాలు, జ్యాంకులనుండి హుండీల ఉపసంహరణల సమాచారములు, కస్టమ్స్ అధికారులనుండి ఎగుమతి, దిగుమతి వివరాలు సేకరిస్తేపన్ను ఎగవేతను అరికట్టడానికి ప్రయత్నించవచ్చునని డా॥ లోకనాథన్ పేర్కొన్నారు.

ఒక కలకత్తా సంస్థతో మంత్రులకు సంబంధాలు

రాజ్యసభలో ప్రశ్నలు: విచారణ సాగించబడుచున్నట్లు వివరణ

న్యూఢిల్లీ, మార్చి 19

కేంద్రంలోను రాష్ట్రాల్లోను ఉన్న కొందరు మంత్రులపై వచ్చిన తీవ్రమయిన ఆరోపణలను విచారించవలసేందుకు ఉన్నతాధికార సంఘాన్ని వేస్తారాలని శ్రీ ఎ. వి- బాజపేయీ (జనసంఘం) నేడు రాజ్యసభలో ప్రధాని శ్రీ నెహ్రూకు ఒక ప్రశ్న వేశారు.

ఈ విషయంలో ఏదో ఒక నిర్ణయానికి వచ్చేముందు తాను చాలా ఆలోచిస్తున్నానని కాని దృఢమయిన నిర్దిష్టమయిన సమాచారం మాత్రము తనకు అందాల్సి ఉంటుందనీ ఇప్పటి వరకూ చేరిన సమాచారం మాత్రము చాలదని అందువల్ల ఆ విషయము ఆలోచిస్తున్నానని ప్రధాని శ్రీ నెహ్రూ జవాబిచ్చారు.

అంతకుముందు శ్రీ ఎం. పి- భార్గవా ఒకప్రశ్న వేస్తూ ఒక కలకత్తా వ్యాపార సంస్థకు చెందిన అకౌంటు పుస్తకాల్లో కొందరు కేంద్ర మంత్రుల భాగాలు ఉన్నట్లు వచ్చిన ఆరోపణలపై విచారణ ప్రారంభమైందా అని ప్రశ్నించారు- విదేశాంగ వ్యవహారాల డిప్యూటీ మంత్రి శ్రీ దినేష్ సింగ్ విచారణ జరుగుతున్నదనీ కొంత సమాచారం కోసం అడిగామనీ అది ఇంకా అందలేదనీ అన్నారు-

